క్లుప్తంగా

పదోన్నతిపై వచ్చిన ఉపాధ్యాయులకు సన్మానం

వేల్పూర్: మండలంలోని పడగల్ ఉన్నత పాఠశాలకు ఇటీవల పదోన్నతిపై వచ్చిన నూతన ఉపాధ్యాయులు దాస్, సుమలత, రాంచందర్, గోదావరి, రాజేశ్వర్‌ను స్కూలు పూర్వవిద్యార్థులు బుధవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రాంచందర్, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు బ్రిజేష్, చరణ్, శేఖర్ శంకర్, రాజేశ్, వినోద్ పాల్గొన్నారు.

నీటి తొట్టె ప్రారంభం

బాల్కొండ: మండల కేంద్రంలోని ఏబీనగర్ శ్మశాన వాటికలో మండల పరిషత్ నిధులతో నిర్మించిన నీటి తొట్టెను ఎంపీపీ లావణ్య బుధవారం ప్రారంభించారు. శ్మశాన వాటిక వద్ద నీటి ఇబ్బంది ఉండకూడదనే ఉద్దేశంతో నిర్మించినట్లు తెలిపారు. కార్యక్రమంలో వీడీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బీసీలు రాజకీయంగా ఎదగాలి



బాల్కొండ: బీసీలు రాజకీయంగా ఎదగాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు అబ్బగోని అశోక్‌గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. బీసీలకు చట్టసభల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్నారు. బీసీ నాయకుడు ధర్మపురి శ్రీనివాస్ మరణం బీసీలకు తీరని లోటన్నారు. అనంతరం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన దాసరి మూర్తిని ఘనంగా సన్మానించారు. అనంతరం జిల్లాలోని మండలాల, నియోజకవర్గాల కమిటీలను నియమించారు. సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హెల్త్ సబ్ సెంటర్ల తనిఖీ

కమ్మర్‌పల్లి: మండలంలోని హాసకొత్తూర్, చౌట్‌పల్లిలో ఉన్న ఆరోగ్య ఉప కేంద్రాలను జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి అశోక్, జిల్లా వ్యాక్సిన్ మేనేజర్ తరుణ్ బుధవారం తనిఖీ చేశారు. వ్యాక్సినేషన్ రిజిస్టర్లను పరిశీలించారు. కేంద్రంలో పిల్లలు, బాలింతలు, గర్భిణులకు అందుతున్న వైద్య సేవల వివరాలను ఏఎన్‌ఎంలు గీత, మమతలను అడిగితెలుసుకున్నారు. పిల్లలకు క్రమం తప్పకుండా వ్యాక్సిన్ వేయాలని సూచించారు. పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ సుప్రియ, హెచ్‌ఈవో సత్యనారాయణ, ఫార్మసిస్ట్ రవి పాల్గొన్నారు.

ఈద్గాలో అభివృద్ధి పనులు ప్రారంభం



నందిపేట్: మండల కేంద్రంలోని ఈద్గా వద్ద అభివృద్ధి పనులను జెడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు బుధవారం ప్రారంభించారు. ఉపాధి హామీ పనుల్లో భాగంగా భూమిని చదును చేసే పనుల నిమిత్తం జడ్పీ చైర్మన్ తన నిధుల నుంచి రూ. 5 లక్షల నిధులను మంజూరు చేసి పనులు చేపట్టారు.

అంగన్‌వాడీలకు శిక్షణ



ఎడపల్లి: మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లకు నూతన జాతీయ విద్యా విధాన, రివైజ్ ప్రీ స్కూల్ అనే అంశాలపై బుధవారం శిక్షణ నిర్వహించారు. మూడు రోజుల శిక్షణ తరగతుల్లో భాగంగా వీడియో బోధన ద్వారా ఎడపల్లి, రెంజల్, అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ ఇచ్చారు. బోధన్ సీడీపీవో జానకి మాట్లాడు తూ.. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాతీయ నూతన విద్యా విధానంలో రివైజ్ ప్రీ స్కూల్‌పై శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పర్యవేక్షకులు ప్రమీల, ఎడపల్లి మండల సూపర్‌వైజర్ విజయ రాణి, బాల్య సంరక్షణ అధికారి నరేశ్, శిక్షకులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

రోడ్లపై కేజ్‌వీల్స్ నడపొద్దు

రెంజల్: రోడ్లపై కేజ్‌వీల్స్‌తో ట్రాక్టర్లు నడిపితే జరిమానా తప్పదని ఎంపీడీవో శ్రీనివాస్, పంచాయతీరాజ్ డీఈ రాజయ్య హెచ్చరించారు. బుధవారం రెంజల్, దూపల్లి గ్రామాల్లోని ట్రాక్టర్ యజమానులతో పంచాయతీ కార్యాలయాల్లో సమావేశాలను ఏర్పాటు చేసి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంపీవో గౌస్, పంచాయతీ కార్యదర్శులు రాజేందర్ రావు, సాయికిరణ్, ఆయా గ్రామాల ట్రాక్టర్ యజమానులు పాల్గొన్నారు.

నియామకం



పెర్కిట్: తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం నిజామాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పెర్కిట్‌కు చెందిన మందాపురం సుభాష్‌గౌడ్ నియామకం అయ్యారు. తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల నరేందర్ గౌడ్ సుభాష్‌గౌడ్‌కు బుధవారం నియామ కపత్రం అందజేశారు.

ప్రమాదకరంగా మూలమలుపు

- మాక్లూర్ మండలం చిక్లి శివారులో..
- రెండేళ్లలో ఐదుగురు మృతి
- సూచిక బోర్డు, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని గ్రామస్తుల వేడుకోలు
- పట్టించుకోని అధికారులు



చిక్లి శివారులో ప్రమాదకరంగా ఉన్న మూల మలుపు

మాక్లూర్: మండలంలోని చిక్లి శివారులో ఉన్న మూలమలుపు ప్రమాదకరంగా మారింది. ఈ రోడ్డు గుండా ప్రయాణించే వారికి ప్రమాదకర మూలమలుపుతో ఎదురుగా వచ్చే వారు కనిపించక పోవడంతో అనేక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. గడిచిన రెండేళ్లలో ఈ మూలమలుపుపై జరిగిన ప్రమాదాల్లో ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందగా పలువురికి తీవ్రగాయాలయ్యాయి. ఇలాంటి ఘటనలు జరుగుతున్నా సంబంధిత అధికారుల్లో మాత్రం చలనం లేకుండా పోతోంది. కనీసం ప్రమాదకర మూలమలుపుల వద్ద సూచిక బోర్డు, స్పీడ్ బ్రేకర్లు అయినా ఏర్పాటు చేయడం లేదు. గతంలో జన్నేపల్లి నుంచి నందిపేట వరకు సింగిల్ వే ఉన్న రహదారని ఐదేళ్ల క్రితం డబుల్ రోడ్డుగా మార్చారు. అంతకు ముందు ఈ ప్రాంతంలో ఎలాంటి రోడ్డు ప్రమాదాలు జరగలేదు. డబుల్ రోడ్డుగా విస్తరించిన తర్వాతే మూల మలుపు ప్రమాదకరంగా మారింది. గడిచిన రెండేళ్లలో ఈ మూలమలుపు వద్ద వల్లభాపూర్‌కు చెందిన సాగర్, కొత్తపల్లికి చెందిన పోశెట్టి, సాధుల్, చిక్లి గ్రామానికి చెందిన సీహెచ్ గంగాధర్, నందిపేట మండలం బాద్గుణకు చెందిన మరొకరు మృతి చెందారు. ఇకనైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి ప్రమాదకర మూల మలుపు వద్ద సూచిక బోర్డు, స్పీడు బ్రేకర్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి



ప్రమాదకరమైన మూలమలుపు వద్ద రోడ్డుకు ఇరువైపులా ఆర్‌అండ్‌బి అధికారులు హెచ్చరిక బోర్డులు పెట్టించాలి. దీంతో వాహనదారులు అప్రమత్తమవుతారు. వేగం ఎక్కువగా ఉన్న వాహనాలు ఈ ప్రాంతానికి రాగానే వేగాన్ని నియంత్రించుకోలేక విద్యుత్ స్తంభాలను ఢీకొని మృతి చెందుతున్నారు. ఇకనైనా అధికారులు స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. – కుర్మ భూమన్న, చిక్లి, మాక్లూర్

దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలి



ధర్నా నిర్వహిస్తున్న దివ్యాంగులు

బోధన్: దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి, వారి సంక్షేమానికి చర్యలు చేపట్టాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ప్రతినిధులు డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం బోధన్ ఆర్డీవో ఆఫీసు ఎదుట వికలాంగుల హక్కుల జాతీయ వేదిక అధ్వర్యంలో దివ్యాంగులు బుధవారం ధర్నా చేపట్టారు. అనంతరం ఆర్డీవో అంబదాస్ రాజేశ్వర్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వేదిక జిల్లా గౌరవ అధ్యక్షుడు యేశాల గంగాధర్ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దివ్యాంగుల సంక్షేమం, సమస్యలను పరిష్కరించే విషయంలో సరైన పద్ధతి వ్యవహరించడం లేదని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న పింఛన్ వాటా రూ 300 నుంచి రూ. 3 వేలకు పెంచాలని, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పింఛన్‌ను రూ.6 వేలకు పెంచి ప్రతి నెల ఒకటో తేదీన ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి సంక్షేమ పథకాలు, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో దివ్యాంగులకు 5 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని కోరారు. వేదిక జిల్లా ప్రతినిధులు గైని రాములు, షేక్ నజీర్, రాంపటేల్, నాయకులు, దివ్యాంగులు నజీముద్దీన్, గైని లక్ష్మణ్, సవిత, కవిత, లక్ష్మి, పోశవ్వ, దేవదాస్, ఒడ్డెన్న, రాములు తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత బ్యాగులు వాడాలి



ఆర్మూర్‌టౌన్: ప్రజలు ప్లాస్టిక్ రహిత బ్యాగులు వినియోగించాలని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చెరుకు పృథ్వీరాజ్ అన్నారు. పట్టణంలోని కూరగాయల మార్కెట్‌లో లయన్స్ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ నవనాథపురం ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ ప్లాస్టిక్ బ్యాగ్ ఫ్రీడే సందర్భంగా ప్రజలకు ఉచితంగా ప్లాస్టిక్ రహిత బ్యాగులను బుధవారం అందజేశారు. ప్లాస్టిక్ వాడకంతో పర్యావరణం కలుషిత మవుతోందన్నారు. కార్యక్రమంలో లయన్స్ కోశాధికారి నారాయణగౌడ్, సభ్యులు అంబల్ల తిరుపతి, రమేశ్, చెన్నరవికుమార్, శశిధర్‌రెడ్డి పాల్గొన్నారు.

పచ్చిరొట్టతో భూసారం పెరుగుదల



చిట్టాపూర్‌లో పచ్చిరొట్టను పరిశీలిస్తున్న అధికారి

బాల్కొండ: పచ్చిరొట్ట సాగుతో భూసారం పెరుగుతుందని మండల వ్యవసాయాధికారి మహేందర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. వరి పంటను సాగు చేసే నేలల్లో మే నెల చివరలో జీలుగా, జనుములాంటి విత్తనాలు చల్లుకోవాలన్నారు. జీలుగ గాలిలోని నత్రజనిని వేర్లలో స్థిరీకరించడం ద్వారా భూమిలో నత్రజని లభ్యతను పెంచుతుందన్నారు. దీంతో మనం వేసే రసాయానిక ఎరువుల్లో 30 శాతం ఆదా చేసుకోవచ్చన్నారు. ఒక ఎకరంలో సాగు చేసిన పచ్చిరొట్ట ద్వారా 40 నుంచి 60 టన్నుల సేంద్రియ పదార్థాన్ని భూమికి అందించవచ్చన్నారు. దీంతో భూమిలో నట్టలు, సూక్ష్మజీవులు పెరిగి పోషకాల లభ్యత పెరుగుతుందని పేర్కొన్నారు. రైతులు వరి వేసే నేలల్లో పచ్చిరొట్టను సాగుచేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈవో నిహారిక, రైతులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడా పాఠశాలకు చందన



పెర్కిట్: ఆర్మూర్ మండలం అంకాపూర్‌లో భార్గవి విద్యా నికేతన్ పాఠశాలకు చెందిన 4వ తరగతి విద్యార్థిని సిరిసిల్ల పార్థచందన క్రీడా పాఠశాలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ప్రగతి పట్వారి బుధవారం తెలిపారు. ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో పార్థ చందన ఉత్తమ ప్రతిభ కనబర్చడంతో క్రీడా పాఠశాలకు ఎంపికైనట్లు పేర్కొన్నారు. మేడ్చల్ జిల్లా హకీంపేటలో ఈ నెల 8, 9వ తేదీల్లో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో విద్యార్థిని పాల్గొననున్నట్లు తెలిపారు. అనంతరం విద్యార్థిని పార్థచందనను ప్రిన్సిపాల్‌తో పాటు ఉపాధ్యాయులు అభినందించారు.

విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలి

వర్ని/ ఆర్మూర్‌టౌన్: విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఈనెల 4న తలపెట్టిన విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని పీడీఎస్‌యూ జిల్లా నాయకుడు సాయినాథ్ పిలుపునిచ్చారు. వర్ని మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. నీట్ పరీక్ష ఫలితాలు లీకేజీ చేసి 24 లక్షల మంది జీవితాలతో చెలగాటం ఆడారని, ఈ విషయంలో ప్రధాని మోదీ స్పందించకపోవడం విడ్డూరమని అన్నారు. కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా విద్యాసంస్థల బంద్‌ను గురువారం చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. బంద్‌ను విజయవంతం చేయాలని కోరారు. గోపాల్, శేఖర్, చిన్న, దీపక్, జొన్రాజ్ పాల్గొన్నారు. ఆర్మూర్ పట్టణంలోని ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో ఎన్ఎస్‌యూఐ, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ, ఏఐపీఎస్‌యూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. కేంద్రం వెంటనే ఎన్‌టీఏను ప్రక్షాళన చేయాలని, ఎన్ఈఈటీ, ఎన్ఈటీ, ఎన్ఈఈటీ పీజీ పరీక్షను రద్దు చేసి మళ్లీ నిర్వహించాలన్నారు. నేటి బంద్‌ను అందరూ విజయవంతం చేయాలని కోరారు. వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల అందజేత



వేల్పూర్: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 12 మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణ లక్ష్మి చెక్కులను అధికారులు, నాయకులు బుధవారం అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ బీమజమున, తహసీల్దార్ డి సరిత, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గడ్డం నర్సారెడ్డి, నాయకులు రాజేందర్, రమణ, రాము, దామోదర్‌గౌడ్, నరేందర్, చరణ్, బద్దం గంగారాం, భగవాన్‌దాస్, మల్లారెడ్డి, ప్రవీణ్, నరేశ్, పద్మారావు, సిబ్బంది పాల్గొన్నారు.

బాల్కొండలో..

బాల్కొండ: మండల కేంద్రంలో పలు గ్రామాల లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను వైస్ ఎంపీపీ శ్రీకాంత్ బుధవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీధర్, ఎంపీడీవో విజయభాస్కర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ



పడగల్‌లో పరామర్శిస్తున్న ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి

వేల్పూర్: మండలంలోని పడగల్, కుకునూర్, వేల్పూర్ గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన ప లువురు బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే ప్ర శాంత్‌రెడ్డి బుధవారం పరామర్శించారు. పడగల్‌లో ఇటీవల మత్తడి కాలువలో ప్రమాదవశాత్తు కారు కాలువలో పడి మరణించిన రైతు, బీజేపీ నాయకుడు గాదెపల్లి రమేశ్, వేల్పూర్‌లో కుంట గంగాధర్, మల్లయ్య, కుకునూర్‌లో బుల్లెట్ రాజేశ్వర్ కుటుంబాలను ఎమ్మెల్యే పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట పార్టీ నాయకులు యాల్ల హన్మంత్‌రెడ్డి, యాల్ల శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

బాల్కొండ: మండల కేంద్రానికి చెందిన అప్పాల నాగేంద్ర యాదవ్ ఇటీవల మృతి చెందడంతో బాధిత కుటుంబాన్ని, కిసాన్‌నగర్‌లో వొద్ది లింగం, నాగాపూర్‌లో పెంటు లింబాద్రి, చాకిర్యాల్‌కు చెందిన నర్సారెడ్డి కుటుంబాలను ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి పరామర్శించారు. ఆయన వెంట పార్టీ మండలాల అధ్యక్షులు బద్దం ప్రవీణ్‌రెడ్డి, ముస్కు భూమేశ్వర్, శేఖర్‌రెడ్డి, నాయకులు తదితరులు ఉన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

పెర్కిట్: ఆర్మూర్ ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఉన్న భవిత కేంద్రంలో కేర్ గివింగ్(ఆయా) పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఎంఈవో రాజగంగారాం బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 6లోగా ఎంఆర్‌సీ డిచ్‌పల్లిలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

రైతు భరోసాపై అభిప్రాయ సేకరణ



సాలూరలో మాట్లాడుతున్న ఇన్‌చార్జి ఏడీఏ

బోధన్: సాలూర ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో చైర్మన్ అల్లె జనార్దన్ అధ్యక్షతన రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి రైతు భరోసా పథకంపై రైతుల అభిప్రాయ సేకరణ చేపట్టారు. పంట పెట్టుబడి సాయం 10 ఎకరాల వరకు ఇవ్వాలని, వాస్తవంగా పంట సాగు చేసే కౌలు రైతులకు వారి ఖాతాల్లోకే పెట్టుబడి సాయం అందించాలని అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పంట పెట్టుబడి సాయం మినహాయించాలన్నారు. సహకార శాఖ రాష్ట్ర డీఆర్ ఏవో శ్రీరాం, సీనియర్ ఇన్‌స్పెక్టర్ అరుణ్, బోధన్ ఇన్‌చార్జి ఏడీఏ సంతోష్, సొసైటీ చైర్మన్, వైస్ చైర్మన్లు అల్లె జనార్దన్, సందీప్‌రెడ్డి, సీఈవో బస్వంత్‌రావు పటేల్, డైరెక్టర్లు, రైతులు, పాల్గొన్నారు.

క్యాంపస్ సెలక్షన్‌లో 20 మంది ఎంపిక



బోధన్‌టౌన్: పట్టణంలోని ఉషోదయ డిగ్రీ కళాశాలలో జెన్‌ప్యాక్ట్ మల్టినేషనల్ కంపెనీ మంగళవారం నిర్వహించిన క్యాంపస్ సెలక్షన్‌లో 20 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. సెలక్షన్‌లో 19 కళాశాలల చెందిన 140 మంది విద్యార్థులు హాజరు కాగా 20 మంది ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ సూర్యప్రకాశ్, డైరెక్టర్ దుష్యంత్ పేర్కొన్నారు. కార్యక్రమంలో టాస్క్ జిల్లా మేనేజర్ శ్రీనాథ్ రెడ్డి, జెన్‌ప్యాక్ట్ కంపెనీ హెచ్‌ఆర్ శ్యామ్‌సన్, ప్రిన్సిపాళ్లు గంగాధర్, హరికృష్ణ, అధ్యాపకులు పాల్గొన్నారు.

నీటికొరత తీర్చిన అధికారులు

ఎడపల్లి: ఠాణాకలాన్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో తాగునీటి కొరత సమస్యపై మంగళవారం పాఠశాల హెచ్‌ఎంపై వి ద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేయ గా బుధవారం జీపీ అధికారులు సమస్యను పరిష్కరించారు. విద్యార్థులకు తాగునీరు లేక భోజనం చేసేందుకు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారని టాయిలెట్లకు కూడా నీళ్లు లేకవని తల్లిదండ్రులు ఆగ్రహించడంతో తాగు నీటి సమస్య పరిష్కారానికి జీపీ కార్యదర్శి బండి నర్సయ్య వాటర్ ట్యాంక్ నుంచి నల్లా కనెక్షన్ ఇచ్చి నీటి సమస్యను తీర్చారు. సమస్య పరిష్కారం కావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ప్రజాప్రతినిధులకు నేడు సన్మానం

వేల్పూర్: బాల్కొండ నియోజకవర్గంలోని ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలకు బాల్కొండ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం సన్మానం కార్యక్రమం నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ నాయకులు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ట్రిపుల్ ఐటీకి విద్యార్థుల ఎంపిక

డొంకేశ్వర్: బాసర ట్రిపుల్ ఐటీకి పలువురు విద్యార్థులు ఎంపికయ్యారు. డొంకేశ్వర్ జడ్పీహెచ్‌ఎస్ నుంచి లవన్, సందీప్, లక్ష్మీప్రియ, అంజలి, స్ఫూర్తి, రీచా, రుచిత, అక్షర, అలేఖ్య, నందిని, తొండాకూర్ జడ్పీహెచ్‌ఎస్ నుంచి ఆకృతి, సాయికృప, లభినయశ్రీ, నికాల్‌పూర్ జడ్పీహెచ్‌ఎస్ నుంచి రిషిత, గాదేపల్లి జడ్పీహెచ్‌ఎస్ నుంచి జశ్వంత్, నితిషా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

సుంకెట్‌లో..



హర్షిత

మోర్తాడ్: మండలంలోని సుంకెట్‌కు చెందిన హర్షిత అనే విద్యార్థిని బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపికైంది. మోర్తాడ్ మండలం నుంచి ట్రిపుల్ ఐటీకి ఎంపికైన విద్యార్థుల్లో హర్షిత ఒక్కరే కావడం విశేషం. విద్యార్థిని హర్షితను హెచ్‌ఎం సంతోష్‌కుమార్, ఎంపీటీసీ ప్రసాద్, మాజీ సర్పంచ్ కదారి శ్రీనివాస్, ఎస్ఎంసీ సభ్యులు, ఉపాధ్యాయులు అభినందించారు.

ఆలూర్‌లో..

పెర్కిట్: ఆలూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్లు హెచ్‌ఎం నరేందర్ తెలిపారు. పాఠశాలకు చెందిన రశ్మిత, సంజన, భవజ్ఞ, కావ్యశ్రీ, దీక్షిత, శరణ్య, సవిత, చాముండేశ్వరి, అర్చన, మధు, దేవానంద్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను హెచ్‌ఎం నరేందర్, ఉపాధ్యాయులు అభినందించారు.

రామన్నపేట్‌లో..

వేల్పూర్: రామన్నపేట్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినులు ఇందూరు శ్వేత, గడ్డం శ్రీజా, గడ్డం రిషిక, కుంబాజి రచన బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్లు హెచ్‌ఎం శివాజీ తెలిపారు. విద్యార్థినులను హెచ్‌ఎం, ఎస్ఎంసీ కమిటీ చైర్మన్ గడ్డం లక్ష్మి, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

ముప్కాల్‌లో..

బాల్కొండ: ముప్కాల్ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రశాంత్, కార్తికేయ చారి, వైశాలి, రచన అక్షయ, అభినయ, ఎస్. వైశాలి బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్లు హెచ్‌ఎం గంగారాం తెలిపారు. విద్యార్థులను ఉపాధ్యాయులు, హెచ్‌ఎం అభినందించారు.

సాగు భూమికి రైతుబంధు ఇవ్వాలి



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాసరావురావు

వర్ని(చందూర్): పంట పొలాలు సాగు చేస్తున్న రైతులకు మాత్రమే రైతుబంధు ఇవ్వాలని చందూర్ సహకార సంఘం మహాజనసభలో రైతులు తీర్మానం చేశారు. జిల్లా సహకార అధికారి శ్రీనివాస రావు ఆధ్వర్యంలో రైతుబంధు ప్రత్యేక సమావేశాన్ని సహకార సంఘంలో బుధవారం నిర్వహించారు. పడ్డావుగా ఉండి సాగు చేయని భూములకు రైతుబంధు ఇవ్వరాదని, సాగులో ఉన్న పంట పొలాలకు మాత్రమే ఇవ్వాలని రైతులు ఏకగ్రీవంగా సమావేశంలో తీర్మానం చేశారు. చందూర్ సొసైటీ అధ్యక్షు ఛిజీ ప్యారం అశోక్, ఏఈవో సౌజన్య, ఎంపీపీ లావణ్యారాంరెడ్డి, ఎంపీటీసీ శ్యామ్‌రావు, సర్పంచులు సాయి రెడ్డి, సత్యనారాయణ, దేవీసింగ్ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



అడవిమామిడిపల్లిలో అవగాహన కల్పిస్తున్న జిల్లా వైద్యాధికారి తుకారాం రాథోడ్

మాక్లూర్: ప్రజలు సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధికారి తుకారాం సూచించారు. మండలంలోని అడవి మామిడిపల్లిలో కొనసాగుతున్న వైద్యాశిబిరాన్ని బుధవారం సందర్శించి స్థానిక పీహెచ్‌సీ వైద్యుడు ప్రకాశ్, సీహెచ్ ఆనంద్ కుమార్, ప్రవీణ్‌రెడ్డి, భాగ్యలక్ష్మి, పంచాయతీ కార్యదర్శితో కలిసి గ్రామంలో పర్యటించారు. ఇంటింటికి వెళ్లి సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పిస్తూ తీసుకోవాల్సిన జాగ్రతలను వివరించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలను సందర్శించి హెచ్‌ఎంతో మాట్లాడారు. ఆరోగ్య శిబిరంలో 73 మంది రోగులకు చికిత్స అందించి, 23 మందికి రక్తపరీక్షలు నిర్వహించారు. సిబ్బంది నారాయణ, సుజాత, స్నేహ, శ్రీలేఖ, సూర్యకాంత్, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

చౌట్‌పల్లిలో..

కమ్మర్‌పల్లి: మండలంలోని చౌట్‌పల్లి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు వర్షాకాలం వచ్చే సీజనల్ వ్యాధులపై ఆరోగ్య విద్య బోధకుడు కె శంకర్ అవగాహన కల్పించారు. దోమలతో వ్యాప్తి చెందే మలేరియా, ఫైలేరియా, డెంగీ, చికెన్ గున్యా, పలు వ్యాధుల గురించి వివరించారు. దోమలు వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎంఈవో ఆంధ్రయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

రుద్రూర్: వ్యాధుల బారిన పడకుండా విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని కోటగిరి ఉమ్మడి మండల ఆరోగ్య విస్తరణ అధికారి గోవర్ధన్ సూచించారు. పొతంగల్ మండల కేంద్రంలోని హైస్కూల్‌లో విద్యార్థులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తలు చూసుకోవాలన్నారు. ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాప్రతినిధుల సేవలు మరువలేనివి



కమ్మర్‌పల్లిలో ప్రజాప్రతినిధులను సన్మానిస్తున్న అధికారులు



నవీపేటలో..

కమ్మర్‌పల్లి/ బాల్కొండ/ వర్ని/ మోస్రా/ నవీపేట/ నందిపేట్: ఐదేళ్ల పాలనలో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల సేవలు మరువలేనివని పలువురు అధికారులు పేర్కొన్నారు. ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లోని ప్రజాప్రతినిధులను అధికారులు, జీపీ కార్యదర్శులు, సిబ్బంది ఘనంగా సన్మానించారు. కమ్మర్‌పల్లి, ముప్కాల్, మెండోరా, వర్ని, మోస్రా, నవీపేటలో ఎంపీడీవోలు, తహసీల్దార్లు, సిబ్బంది ప్రజాప్రతినిధులను సన్మానించి వీడ్కోలు పలికారు. నందిపేట్ ఎంపీడీవో కార్యాలయంలో జెడ్పీ చైర్మన్ విఠల్‌రావుతో పాటు ప్రజాప్రతినిధులను అధికారులు సన్మానించారు.

ఎత్తిపోతల కమిటీ చైర్మన్ ఎన్నిక



రాజారెడ్డికి బాధ్యతలు అప్పగిస్తున్న సభ్యులు

మోర్తాడ్: ప్రొఫెసర్ జయశంకర్ ఎత్తిపోతల పథకం గుమ్మిర్యాల్ చైర్మన్‌గా సోమ రాజారెడ్డి బుధవారం ఎన్నికయ్యారు. చైర్మన్ పదవీ కాలం గతంలోనే పూర్తి కాగా కొత్త కమిటీ ఎంపికకు సమావేశం నిర్వహించారు. డిప్యూటీ చైర్మన్‌గా ముక్కెర గణేశ్, డైరెక్టర్లను ఎన్నుకున్నారు. కొత్త కమిటీ సభ్యులు పదవీ బాధ్యతలను స్వీకరించారు.

సినిమాలు తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 –	కల్కి ఏడీ-2898 (తెలుగు) – 9.30, 4.15, 11.00 మహారాజ (తెలుగు) – 1.15, 8.00
స్క్రీన్-2 –	కల్కి ఏడీ-2898 (3డీ తెలుగు) – 8.00, 11.45, 3.30, 7.15, 11.00
స్క్రీన్-3 –	కల్కి ఏడీ-2898 (తెలుగు) – 10.05, 1.50, 5.35, 9.20
స్క్రీన్-4 –	కల్కి-2898 (తెలుగు) – 11.05, 2.50, 6.35, 10.20